# మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజా కళలను పదును పెడదాం

- అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య
- ఘనంగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సూర్యాపేట జిల్లా 9వ మహాసభలు




**దశ, అర్వపల్లి (జాజిరెడ్డిగూడెం):** మతోన్మాద, ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజా కళలను ఆయుధాలుగా మలుచుకుని పోరాడాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య పిలుపునిచ్చింది. సూర్యాపేట జిల్లా 9వ మహాసభల సందర్భంగా అర్వపల్లి కేంద్రంలో అరుణోదయ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించారు.ఆట పాటలతో హోరెత్తిన అర్వపల్లి స్థానిక సెంటర్ నుండి శ్రీరామ్ ఫంక్షన్ హాల్ వరకు అరుణోదయ కళాకారులు తమ సంప్రదాయ కళారూపాలు, ఆట పాటలతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అరుణోదయ బిగి పిడికిలి జెండాను ఆవిష్కరించారు. సభ ప్రారంభానికి ముందు అమరవీరులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

**కళ కాసుల కోసం కాదు.. ప్రజల కోసం: మండారి డేవిడ్ కుమార్**

ఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన CPI (ML) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా పక్షం పీడిత ప్రజల పక్షాన నిలబడి దోపిడీ, అణిచివేతలపై అరుణోదయ తన కళారూపాలను ఆయుధాలుగా ఎక్కుపెడుతోందని కొనియాడారు. నిర్బంధాలను ఎదిరించి కళ అనేది కేవలం వినోదం కోసం కాదని, అది సామాజిక మార్పు కోసమని నమ్మే అరుణోదయ కళాకారులు ఎన్నో నిర్బంధాలను, రాజహింసను సైతం లెక్కచేయకుండా ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రభుత్వాల తీరుపై ధ్వజమెత్తుతూ బూర్జువా పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, శ్రామిక జనుల గొంతుకగా అరుణోదయ నిలుస్తోందని, పాటను ఎన్నడూ పాలకులకు తాకట్టు పెట్టలేదని స్పష్టం చేశారు.

అమర కవులు, కళాకారులు అందించిన వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని జెండాను సమున్నతంగా ఎత్తిపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచనపల్లి సైదులు, IFTU జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, AIKMS జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, PDSU మాజీ నాయకులు పోలేబోయిన కిరణ్, తడకమల్ల సంజీవ్, అరుణోదయ నాయకులు ఎర్ర ఉమేష్, బొల్లి వెంకన్న, గండు నాగేష్, సామ నర్సిరెడ్డి, బోల్క పవన్ పాల్గొన్నారు. మరియు PYL జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, సంపేట కాశయ్య, యానాల సుధాకర్, సర్పంచ్ దోమలపల్లి గోవర్ధన్, PDSU జిల్లా ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, దాసరి శ్రీను తదితరులు ఈ మహాసభలో పాల్గొని సంఘీభావం తెలిపారు.



## మండల మహిళా సంఘ అధ్యక్షురాలుగా విజయరాణి

**దశ నడిగూడెం :** నడిగూడెం మండల మహిళా సంఘం అధ్యక్షురాలుగా మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కోళ్ల పూడి విజయరాణిని ఎన్నిక చేసినట్లు ఏపీఎం దుర్గా ప్రసాద్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తిభవన్ లో నిర్వహించిన సంఘ సమావేశంలో ఎన్నుకున్నారు.అధ్యక్షురాలుగా విజయరాణి, ఉపాధ్యక్షురాలుగా బండారు సుమతి, కోశాధికారిగా రేఖా లత, కార్యదర్శి గా రెడ్డిబోయిన పద్మ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాల బలోపేతం కొరకు కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షురాలికి సిబ్బంది అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీ సీనయ్య, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

- ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న పరీక్షలు.
- సూర్యాపేట జిల్లాలో 30 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు.
- పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి.
- ఓరియంటేషన్ కార్యక్రమంలో ఇంటర్ విద్య జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్.

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ఈ నెల 25వ తారీకు నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు నిఘా నీడలో నిర్వహించనున్నామని ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ వెల్లడించారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డి ఐ ఈ ఓ భాను నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సిఎస్డివోల ఓరియంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది పరీక్షలకు గత మూడు నెలలుగా విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి కళాశాలలో అధ్యయన తరగతులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం ప్రతి కళాశాలలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో చీఫ్ సూపర్డెంట్ డిపార్ట్మెంట్లు ఆఫీసర్ తోపాటు ప్రైవేట్ జూనియర్ కళాశాల సెంటర్లలో ఏసిఎస్లను నియమించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లావ్యాప్తంగా పరీక్షా కేంద్రాలను మానిటరింగ్ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.




పరీక్ష కేంద్రాలలో ఉన్న సీసీ కెమెరాలకు అనుసంధానం చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎక్కడ అవకతవకులు జరిగిన కమాండ్ కంట్రోల్ నుంచి మానిటరింగ్ చేస్తామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా 13 ఒకేషనల్ సెంటర్లు ఏర్పాటు చేయగా అందులో మూడు ప్రత్యేక సెంటర్లు ఉన్నాయని వివరించారు అందుకు అనుగుణంగా అనుభవం ఉన్న అధ్యాపకులను నియమించినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసి సభ్యులు రాజమోహన్ వీడీస్ ప్రసాద్ బల్క్ అధికారి సీనియర్ ప్రిన్సిపల్ పెరుమల్ల యాదయ్య సీనియర్ ప్రిన్సిపల్ విజయ నాయక్ తో పాటు ప్రిన్సిపాల్ మారం హరిప్రసాద్, మృత్యుంజయ లైన్స్ కార్డ్ సభ్యులు మద్దిమడుగు సైదులు, గుంటుపల్లి శీను తదితరులు మాట్లాడారు.

## ప్రపంచ శాంతి కోసం ఈ 22న చెన్నైలో భారీ బహిరంగ సభ




- సామాజిక ఉద్యమ నేత బత్తుల వెంకన్న పిలుపు.

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** ప్రపంచ శాంతి దూత,ప్రజా శాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ నాయకత్వంలో ఈనెల 22న చెన్నైలో జరగబోయే భారీ బహిరంగను జయప్రదం చేయాలని సామాజిక ఉద్యమ నేత బత్తుల వెంకన్న పిలుపు నిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య సోదరభావం పెరిగి ప్రపంచ శాంతి వర్ధిల్లాలని కోరుకునేందుకు ఈ భారీ బహిరంగ సభని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు 200 దేశాల ప్రతినిధుల సహకారంతో నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకి దేశ నలుమూలల నుండి జనం తరలి రావాలని కోరారు. ఈ ప్రపంచ శాంతిని నెలకొల్పడంలో భారతదేశం ఎల్లప్పుడు ముందుంటుందని కేఏ పాల్ పలు సందర్భాల్లో వెల్లడించినట్లు స్పష్టం చేశారు.

అందుకోసం ఈ నెల 22న చెన్నై నగరంలోని వైఎంసిఏ నందనవనంలో తలపెట్టబోయే భారీ బహిరంగ సభకి ప్రపంచ నలుమూలల నుండి లక్షలాది మంది రానున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే మన తెలంగాణ రాష్ట్రం నుండి కూడా ప్రజలు పెద్ద ఎత్తున చెన్నైకి బయలుదేరి ప్రపంచ శాంతిలో తెలంగాణ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సామాజిక ఉద్యమ కారులు నారాయణ, లింగయ్య, నిఖిల్, రమేష్, నాగేశ్వర రావు, అఖిల్, ఉపేందర్, మల్లయ్య, బిక్షం, సైదులు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లయ్య నాయకు రాజ్యసభ సీటు కేటాయించాలి

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** తెజావత్ బెల్లయ్య నాయక్ కు ఎంపీ సీటు ఇచ్చి రాజ్యసభ అవకాశం కల్పించాలని లంబాడి హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గిరిజనుల కోసం సుదీర్ఘంగా 30 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్న వారికి ఎంపీ సీటు కేటాయించాలని అన్నారు. 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం రాజి లేని ఉద్యమాలు చేశారని అన్నారు. గతంలో బయ్యారం ఉక్కు కోసం పాదయాత్ర చేసిన సంఘటనలను వాళ్లు గుర్తు చేశారు. 2023లో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన పరిస్థితుల్లో ఉన్న సమయంలో తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలో రావడం కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణలో ప్రారంభించిన భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో కలసి బెల్లయ్య నాయక్ జోడో యాత్రలో కాశ్మీర్ వరకు పాల్గొన్నాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మగ్త నాయక్, భూక్య వెంకటేష్ నాయక్, అశోక్ నాయక్, సురేష్ నాయక్, అంగోతు శ్రీకాంత్ నాయక్, భావిక్ నాయక్, హార్దిక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రణాళిక తో కృషిచేస్తే విజయం

- చారుగుండ్ల రాజశేఖర్
- వ్యక్తిత్వ వికాస నిపుణులు; విజయీభవ ట్రస్ట్ వ్యవస్థాపకులు



**దశ, నడిగూడెం :** తెల్లబల్లి ఉన్నత పాఠశాలలో విజయీభవ వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా మానసిక వికాస నిపుణులు చారుగుండ్ల రాజశేఖర్ విద్యార్థులతో మాట్లాడుతూ అపజయాలు విజయానికి సోపానలని గొప్పవాళ్ళు అందరు ఎన్నో కష్టాలు /అపజయాలు పొందినవారే కాబట్టి అపజయాలను ఆధారంగా విజయానికి సోపనాలు రచించుకోవాలి అన్నా రు. సమయం శ్రద్ధ ఆసక్తి ఆత్మవిశ్వాసాన సంకల్పం కలిగి ఉండాలని అన్నారు. ఇంచార్జి సామినేని శ్రీనివాసరావు ఉపాద్యాయులు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలీ

ఏఈఓ సృజన, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



**దశ,తుంగతుర్తి:** ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలనీ కొత్తగూడెం క్లస్టర్ ఏఈఓ సాయి శ్రీజన రైతులకు సూచించారు.శుక్రవారం అన్నారం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో స్థానిక సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తో ప్రతి రైతుకు ప్రత్యేకమైన 12 అంకెల నంబర్ వస్తుందన్నారు. దీనివల్ల కేంద్ర ప్రభుత్వం అందించనున్న ప్రభుత్వ పథకాలు నేరుగా రైతులకు చేరుతాయన్నారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ కోసం రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను క్లస్టర్ల వారీగా ఉన్న ఏఈవోలకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్, జిపిఓ సంజీవ, ఉప సర్పంచ్ వెలిశాల సరిత, వార్డు మెంబర్లు మరికంటి శ్యామ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం ఇచ్చిన సర్పంచ్



**దశ ఎల్లారెడ్డిపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో నూతనంగా గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి శుక్రవారం పదిర సర్పంచ్ బోనాల మణెమ్మ తన కుమారుడు సాయి కలిసి 100000 రూపాయల నగదును విరాళంగా ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా పదిర సర్పంచ్ బోనాల మణెమ్మ తన కుమారుడు బోనాల సాయి లను గౌడ సంఘం సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మద్దుల బుగ్గారెడ్డి , రామచంద్రారెడ్డి,బుగ్గ రెడ్డి,బోడ ఎల్లయ్య,కోల రంగయ్య గౌడ్, వెంకటస్వామి గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మల్లేశం గౌడ్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ 2 వెంటనే నిలిపివేయాలి

- ఆదివాసీలను అంతం చేయాలనే ఫాసిస్ట్ ప్రభుత్వ కుట్రలను ఎండ కట్టండి
- పేర్ల నాగయ్య, సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి



**దశ, తుంగతుర్తి:** కర్రెగుట్టలో కగార్ ఆపరేషన్ వెంటనే నిలిపివేయాలని సి.పి.ఐ(ఎంఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. 2026 మార్చ్ 31 వరకు దేశాన్ని నక్సల్స్ రహిత భారతదేశంగా మారుస్తామని కేంద్ర ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా బహిరంగంగా ప్రకటనలు చేస్తూ, కర్రెగుట్టలో కొన్ని వేల మంది సైన్యాన్ని దింపి, వందలాది క్యాంపులు నిర్వహిస్తూ, నక్సల్స్ పేరుతో ఆదివాసి బిడ్డలను హత్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ నరమేధాన్ని వెంటనే ఆపాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దండకారణ్య బస్తరు జిల్లాలలో విస్తారంగా లభించే సహజ ఖనిజ సంపద,అడవి సంపదను అంబానీ,ఆదానీలకు దోచిపెట్టుట కొరకు కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. అందులో భాగంగానే నక్సల్స్ పేరుతో ఆదివాసి బిడ్డలను హత్యలు చేస్తున్నారని ఆరోపించారు.

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com